సాక్షి
బాపట్ల

ఆదివారం। 6। ఆగస్టు। 2023



సెబ్ సూపరింటెండెంట్‌గా అరుణకుమారి

బాపట్లటౌన్: జిల్లా సెబ్ సూపరింటెండెంట్‌గా వి.అరుణకుమారి నియమితులయ్యారు. ఎస్పీ వకుల్ జిందాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో శని వారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.800, గరిష్ట ధర రూ.1500, మోడల్ ధర రూ.1200 వరకు పలికింది.

డాక్టర్ గురువారెడ్డికి పురస్కారం



గుంటూరు మెడికల్: జంధ్యాల పురస్కారానికి సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ గురువారెడ్డిని ఎంపిక చేసినట్లు డాక్టర్స్ స్మైల్ క్లబ్ నిర్వాహకులు శనివారం తెలిపారు. ఆదివారం సాయంత్రం బృందావన్ గార్డెన్స్‌లోని వేంకటేశ్వస్వామి ఆలయంలో అంద జేయనున్నట్లు తెలిపారు.

న్యూస్‌రీల్

ప్రైవేటు అధ్యాపక, ఉపాధ్యాయులకు పురస్కారాలు

గుంటూరు ఎడ్యుకేషన్: రాష్ట్రంలో నూతనంగా ఆవిర్భవించిన సమైక్య ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల నుంచి జిల్లా, రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక, ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ గౌరవ చైర్మన్, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్య శనివారం ఓ ప్రక టనలో తెలిపారు. ఉత్తమ అధ్యాపక, ఉపాధ్యా యుల ఎంపిక ప్రక్రియకు సంబంధించిన విధి, విధానాలను ఎమ్మెల్సీ లక్ష్మణరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జ్యూరీలో సభ్యులుగా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘాలైన అప్పస్మా నుంచి కాటూరి వెంకటేశ్వరరావు, అప్సా నుంచి మేకల రవీంద్రబాబు, ఏసీ బీఈడీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పీఆర్ఎస్ అమృత వర్షిణిలను సభ్యులుగా నియమించి నట్లు వివరించారు. దరఖాస్తులను ఈనెల 20వ తేదీలోపు 99499 29674 నెంబరుతో పాటు సంఘ కార్య నిర్వాహక అధ్యక్షుడు ఎం.సురేష్ (84668 40040), కో–ఆర్డినేటర్ పి.శ్రీనివాస రెడ్డి (94906 04729) ఫోన్ నెంబర్లకు వాట్సాప్ ద్వారా పంపించాలని కోరారు. సెప్టెంబర్ 3వ తేదీన బ్రాడీపేట సీపీఎం కార్యా లయంలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే గురుపూజోత్సవంలో ఉత్తమ అధ్యా పక, ఉపాధ్యాయులను నగదు పురస్కారంతో పాటు శాలువా, జ్ఞాపికతో సత్కరిస్తామని వివరించారు.

ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీని విజయవంతం చేయాలి

నరసరావుపేట: కేంద్ర ప్రభుత్వం నిర్వహించే భారత్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ (అగ్నిపథ్) ర్యాలీ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లాలో విజయవం తం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కలెక్ట రేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి సంబంధిత శాఖల అధికారులు, కల్నల్ పునీత్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వ హించారు. జిల్లావ్యాప్తంగా అగ్నిపథ్ పథకం ద్వారా ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీతో అభ్యర్థు లను ఎంపిక చేయనున్న నేపథ్యంలో తరలి వచ్చే వారి కోసం అన్ని వసతి ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే పట్టణంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో ర్యాలీ రిక్రూట్‌మెంట్‌కి సంబంధించిన ఏర్పాట్లు చేస్తు న్నామన్నారు. ఆర్మీ అధికారుల వసతికోసం ఎస్ఎస్ఎన్ కళాశాల బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా అధికారులు వివరిం చారు. పలు జిల్లాల నుంచి వచ్చే అభ్యర్థుల కోసం బారికేడ్లు, విద్యుత్ సౌకర్యం, తాగు నీరు, తాత్కాలిక మొబైల్ మరుగుదొడ్లు, వైద్య సహాయ కేంద్రం తదితర ఏర్పాట్లు చేయాల న్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం పాల్గొన్నారు.

ముగిసిన పెన్షన్ల పంపిణీ



నెహ్రూనగర్: వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ గుంటూరు జిల్లాలో శనివా రంతో ముగిసిం ది. వలంటీర్లు ల బ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ అం దజేశారు. వేలిముద్రలు, ఐరిష్ ఆధారంగా ఇం టింటికి వెళ్లి పంపిణీ చేశారు. గుంటూరు జిల్లాలో శనివారం నాటికి 99.04 శాతం పం పిణీ పూర్తయింది. జిల్లావ్యాప్తంగా ఈ నెలలో 2,49,667 మంది లబ్ధిదారులు ఉండగా వారి కోసం ప్రభుత్వం రూ.68.59 కోట్లు కేటాయిం చింది. శనివారం సాయంత్రానికి 2,47,270 మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.

సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్(దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 3711 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. హై లెవల్ కాలువకు 166 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్‌కు 1001 క్యూసెక్కులు, తూర్పు కెనా ల్‌కు 500 క్యూసెక్కులు, పశ్చిమ కెనాల్‌కు 170 క్యూసెక్కులు, నిజాంపట్నం కాలువకు 380 క్యూసెక్కులు, కొమ్మమూరు కాల్వకు 1410 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు.

ఉపాధి.. ఫలసాయం

- పథకం కింద మొక్కల పెంపకం
- 500 ఎకరాల్లో పండ్ల తోటలు
- పంటకు మూడేళ్లకు రూ.లక్ష నుంచి రూ.2.60 లక్షలు
- వర్షాకాలంలోనూ కూలీలకు ఉపాధి
- వైఎస్ జగన్ సర్కార్ చర్యలపై సర్వత్రాహర్షం

చెమటోడ్చి.. దున్నుతాడు రైతు.. వర్షం కురుస్తుందో లేదో అని.. విత్తనం చల్లడం మానడు జయమో పరాజయమో.. పరిణమించే వరకు ప్రయత్నపోరాటం సాగల్సిందే.. సాగుకైనా జాతిజనుల బాగుకైనా.. ఎదురు చూసిన రైతు ఆశ నెరవేరింది. సీఎం వైఎస్ జగన్ వ్యవసాయానికి ఉపాధిని అనుసంధానం చేశారు. వంద రోజులు పనిదినాలు కల్పించి వలసలకు అడ్డుకట్టవేశారు. తాజాగా ఉద్యాన పంటల సాగుకు అవకాశం కల్పించడంతో ఈ ప్రాంత రైతులు పండ్ల తోటలు సాగు బాట పట్టారు.



ఉపాధి హామీ పథకంలో భాగంగా మామిడి మొక్కలు నాటుతున్న కూలీలు

సాక్షి ప్రతినిధి, బాపట్ల: ఉపాధి హామీ పథకం పేదల జీవన గమనాన్ని మార్చింది. కూలీలకు మేలు చేసిం ది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల కోరిక మేరకు ఉపాధి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేశారు. చిన్నకారు రైతులు ఉపాధి సాయంతో సాగుబాట పట్టారు. ఈ ఏడాది ఉద్యాన పంటలకు అవకాశం కల్పించారు. దీంతో సంప్ర దాయ పంటలకు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది.

ఏఏ పంటలకు అవకాశం..

ఈ ఏడాది జిల్లాలో 500 ఎకరాల్లో పండ్లతోటల పెం పకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మామిడి, నిమ్మ, కొబ్బరి, జామ, సపోట, మునగ, సీతాఫ లం, డ్రాగన్ ఫ్రూట్, దానిమ్మ సాగు ప్రోత్సహిం చాలని అధికారులు నిర్ణయించారు. అందుకు తగిన విధంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అం దులో ప్రధానంగా రక్తహీనత లక్షణాలు మహిళల్లో పెరుగుతున్న క్రమంలో మునగ తింటే దీనిని అధిగ మించే అవకాశమున్న మునగ సాగుకు ప్రాధాన్యమి వ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారులు చెబుతున్నారు. రెండు వందల ఎకరాల్లో మునగ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.





రామన్నపేటలో సాగులో ఉన్న డ్రాగన్‌ఫ్రూట్ తోటలు

సాయం ఎలా..

ఉపాధిహామీ పథకం కింద పండ్లతోటలు పెంచే రైతులకు మొక్కలను ఉచితంగా ప్రభుత్వమే అంది స్తుంది. దీంతో పాటు మొక్కలు నాటేందుకు గుం తలు తీయడం, మొక్కలు నాటడం, ఊతకర్రలు ఏర్పాటు చేయడం, ఎరువులు వేయడం తదితర పనులను ఉపాధి కూలీల ద్వారా చేయిస్తారు. మూడు సంవత్సరాల పాటు మొక్కలు పెరిగి కాపు నిచ్చేవరకూ ఈ పథకం ద్వారానే పండ్లతోటల పెం పకం ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వం ఎకరాకు మూడేళ్లకాలంలో పంటను బట్టి రూ.లక్ష నుంచి 2.60 లక్షల వరకూ అందజేస్తుంది.

జిల్లాలో పండ్లతోటల సాగు ఇలా...

జిల్లాలో అత్యధికంగా 13,132 ఎకరాల్లో మామిడి పంట సాగవుతుండగా ఆ తరువాత 97.46 ఎక రాల్లో నిమ్మ, 80.89 ఎకరాల్లో మునగ, 77 ఎక రాల్లో తైవాన్ జామ, 36.93 ఎకరాల్లో కొబ్బరి, 36.21 ఎకరాల్లో దానిమ్మ, 14.12 ఎకరాల్లో సీతాఫ లం, 9 ఎకరాల్లో సపోట 6.85 ఎకరాల్లో, గులాబి 4.75 ఎకరాల్లో మల్లెపూలు, డ్రాగన్‌ఫ్రూట్‌తోపాటు పలు రకాల పంటలు కలిపి 500 ఎకరాల్లో సాగుచే స్తున్నారు. ఇందులో నిమ్మ అధికంగా అద్దంకి, సం తమాగులూరు, కొరిశపాడు, చుండూరు ప్రాం తాల్లో, కొబ్బరి భట్టిప్రోలు, కొల్లూరు, మామిడి- చినగంజాం, మార్టూరు, నిజాంపట్నం, పిట్టలవా నిపాలెం, మునగ- కొల్లూరు, కొరిశపాడు, సంత మాగులూరు, తైవాన్ జామ.. బల్లికురవ, అద్దంకి, కొరిశపాడు, జె.పంగులూరు, దానిమ్మ.. అద్దంకి, బల్లికురవ, వేటపాలెం, చినగంజాం, అద్దంకి ప్రాం తాల్లో ..డ్రాగన్‌ఫ్రూట్ అధికంగా సాగవుతోంది. ఇవన్నీ ఎకరాకు 70 నుంచి 440 మొక్కల వరకూ సాగు చేసుకోవచ్చు.

పంట	సాయం
మామిడి	రూ.1,01,935
బత్తాయి	రూ.1,28,473
నిమ్మ	రూ.1,36,162
తైవాన్ జామ	రూ.2,31,549
సీతాఫలం	రూ.2,36,819
దానిమ్మ	రూ.2,60, 212
డ్రాగన్ ఫ్రూట్	రూ.1,90,074
కొబ్బరి	రూ.90,360
సపోట	రూ.88,649

ఉపాధి హామీతో పండ్లతోటల పెంపకం



ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం జిల్లాలో పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టిం ది. పండ్ల తోటలు సాగుచేసే రైతులకు ఉచితంగా ప్రభుత్వమే మొక్కలు సరఫరా చేస్తుంది. ఎకరానికి మూడేళ్ల కాలంలో రూ.లక్ష నుంచి 2.60 లక్షల వరకూ చెల్లిస్తుంది. ఏడాదికి కొంత చొప్పున విడుదల చేస్తుంది. నాలుగో సంవత్సరం పండ్లతోట కాపుకొచ్చే వరకూ అన్ని ప్రభుత్వమే భరిస్తుంది. ఈ ఏడాది జిల్లాలో 500 ఎకరాల్లో పండ్లతోటలను సాగు చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

–శంకర్‌నాయక్, డ్వామా పీడీ, బాపట్ల జిల్లా

'నా మట్టి– నా దేశం'ను విజయవంతం చేద్దాం

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా
- 9న అమరులైన సైనికుల పేరుతో శిలాఫలకాలు



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, వేదికపై ఎమ్మెల్యే కోన రఘుపతి తదితరులు

బాపట్ల: 'నా మట్టి– నా దేశం' కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కోరారు. స్థానిక కలెక్టరేట్‌లోని స్పం దన సమావేశ మందిరంలో 'నా మట్టి నా దేశం', 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాల నిర్వహణపై జిల్లా స్థాయి అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈనెల 9 నుంచి 28వ తేదీ వరకు అన్ని పంచాయతీ లలో వేడుకలు నిర్వహించాలని ఆదేశిం చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో సేకరించిన మట్టిని ఢిల్లీకి తీసుకెళ్లా లన్నారు. ముఖ్యంగా వలంటీర్లు, గ్రామ సచి వాలయాల సిబ్బంది ఈ కార్యక్రమాలు చేప ట్టాలని, యువత, విద్యార్థులను భాగ స్వాములను చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అమరులైన జవాన్లు, పోలీసుల పేర్లను శిలాఫలకంపై ముద్రించి, గౌరవప్ర దంగా పంచాయతీలో ఈనెల తొమ్మిదో తేదీన శిలాఫలకాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలతో 'పంచ్ ప్రాన్' ప్రతిజ్ఞ చేయించి సెల్ఫీ దిగి ఫొటోలు పంపా లన్నారు. 'వసుదా వందన్' కింద ప్రతి పం చాయతీలో 75 మొక్కలు నాటాలని కోరారు. 'వీరులకు వందనం' కార్యక్రమం కింద మృతులైన త్రివిధ దళాల కుటుంబాలు, విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసుల కుటుంబాలను సన్మానించాలని వివరిం చారు. ఈనెల 15వ తేదీన ప్రతి పంచాయ తీలో జాతీయ జెండా ఆవిష్కరణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

'ఆడుదాం ఆంధ్ర' కోసం..

'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని అక్టోబర్ రెండో తేదీ నుంచి అన్ని గ్రామాలలో ప్రారం భించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా కోరారు. ప్రతి గ్రామంలో కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, కోకో, క్రికెట్ పోటీలు నిర్వహించాలని చెప్పారు. గ్రామస్థాయిలో విజేతలైన ఆటగాళ్లను మండల జట్టుకు, మండల స్థాయి నుంచి నియోజకవర్గానికి, తదుపరి జిల్లా స్థాయికి, రాష్ట్ర స్థాయికి విజేత లను పంపుతామని పేర్కొన్నారు.

ప్రజల్లో దేశభక్తిని నింపాలి..

ప్రజలలో దేశభక్తిని నింపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 'నా మట్టి– నా దేశం' కార్యక్రమాలను నిర్వహిస్తుందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి చెప్పారు. కుల, మతాలు, రాజకీయ పార్టీ లకు అతీతంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటారని వివరించారు. జాతి ఉన్నతి, ఔన్నత్యాన్ని చాటి చెప్పుకునే గొప్ప అవకాశం లభించిందన్నారు. ప్రజలంతా సహకరించి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కోరారు. అధికారులు సమన్వయం తో పని చేసి కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. ప్రజలలో స్ఫూర్తి నింపడం, పోటీ తత్వాన్ని మెరుగుపరచడానికి ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలను ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమన్నారు.

పేర్లు నమోదు చేసుకోవాలి

'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాలలో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 14వ తేదీ నుంచి తమ పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవ కాశం కల్పించినట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్.శ్రీధర్ తెలిపారు. మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంఈఓలు సం యుక్తంగా క్రీడా సామగ్రి కొనుగోలు, నాణ్యత పరిశీలన చేయాలని ఆదేశించారు. ముందస్తుగా గ్రామ సచివాలయాల పరిధిలో క్రీడా ప్రాంగణాలను గుర్తించాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.లక్ష్మీశివజ్యోతి పాల్గొన్నారు.

ర్యాగింగ్‌పై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి జి.వాణి

జిల్లా న్యాయమూర్తి వాణి

బాపట్ల: యాంటీ ర్యాగింగ్‌పై ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన పెం చుకోవాలని జిల్లా న్యాయమూర్తి జి.వాణి పేర్కొన్నారు. స్థానిక బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బాపట్ల మండల న్యాయ సేవ అధి కార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఒక రితో ఒకరు స్నేహభావంతో ఉం డాలని సూచించారు. విద్యార్థుల మధ్య పరిచయాలు వారి భవితకు మార్గం చూపేవిగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.లీలా కృష్ణ, అడ్వకేట్స్ వి.రామారావు, బి.రామమూర్తినాయుడు, వై.భాస్కర్ గౌడ్, డాక్టర్ పి.సందీప్, డాక్టర్ డి.డే విడ్, ఎస్ఐ ఎం.రఫీ, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆలయంలో దొంగల బీభత్సం

- కేశఖండన శాలలో కేశాల అపహరణకు విఫలయత్నం
- పట్టుకోబోయిన కానిస్టేబుల్‌ను నెట్టివేసిన వైనం
- రేకులు విరిగి కిందపడి తీవ్రగాయాలు
- తెనాలి వైకుంఠపురం వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘటన

తెనాలిరూరల్: ఆలయంలో చోరీకి వచ్చిన దొంగలు బీభత్సం సృష్టించారు. చోరీ జరు గుతుందన్న సమాచారంతో వచ్చిన పోలీసు ల్లో తనను పట్టుకోబోయిన కానిస్టేబుల్‌ను దుండగుడు కిందికి తోసేయడంతో తీవ్ర గాయాలయ్యాడు. ఆలయ కేశఖండన శా లలో చోరీ చేసేందుకు విఫలయత్నం చేసిన దుండగులను పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. వివరాలు.. కలియుగ ప్రత్యక్ష దైవం అయిన వేంకటేశ్వర స్వామికి భక్తులు తల నీలాలు సమర్పిస్తుంటారు. తెనాలి వైకుంఠపురంలోని లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులు సమర్పించే తలనీలాలను కేశ ఖండనశా లలోని ఓ బాక్సులో భద్రపరుస్తారు. వారా నికోసారి కేశాలను విక్రయిస్తుంటారు. ఈ నేపథ్యంలో కేశాలను అపహరించేందుకు ముగ్గురు దుండగులు నవనీ, సాయికు మార్, జీవనతేజ శుక్రవారం అర్ధరాత్రి ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించారు. కేశ ఖండనశాలకు పైకప్పులో ఉన్న రేకులను కొద్దిగా తొలగించి తాడు సహాయంతో లోపలికి దిగారు. అక్కడ శబ్దాలు వస్తుం డడం గమనించిన ఆలయ వాచ్‌మెన్ డయల్ 100కు ఫోన్ చేసి సమాచారమి చ్చాడు. వన్‌టౌన్ పోలీసులు ఆలయానికి చేరుకున్నారు.



కానిస్టేబుల్‌ను దొంగలు నెట్టడంతో విరిగిన రేకులు

పోలీసుల రాకను గమనించి దుండగులు పరారయ్యేందుకు యత్నించారు. ఈ క్రమం లో వన్‌టౌన్ కానిస్టేబుల్ రమేష్ దుండగు లను పట్టుకునేందుకు కేశఖండనశాల పైకి ఎక్కడంతో అక్కడ ఉన్న నిందితుల్లో ఒకడు కానిస్టేబుల్‌ను నెట్టివేయడంతో రేకులు విరిగి రమేష్ కేశఖండన శాలలో 12 అడు గుల ఎత్తు నుంచి పడి తీవ్ర గాయాలపాల య్యాడు. అతన్ని గుంటూరులోని ప్రైవేటు వైద్యశాలకు తరలించి వైద్యసేవలు అందిస్తు న్నారు. ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమా చారం. ఘటనపై పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్టు దేవస్థాన సహాయ కమిష నర్ ఎం.తిమ్మానాయుడు తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో ఆలయంలో రాత్రి గస్తీ మరింత పెంచుతున్నట్లు తెలిపారు. ముగ్గురు నిందితుల్లో ఒకడైన సాయికుమార్ తండ్రి ఆలయ ప్రాంగణంలోనే కూల్‌డ్రింక్ షాపు నిర్వహిస్తుంటాడని తెలిసింది. చోరీకి యత్నించిన సమయంలో సుమారు నాలుగు కిలోల తలనీలాలు ఉన్నట్టు చెబు తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వన్‌టౌన్ సీఐ కె.చంద్రశేఖర్ తెలిపారు.

కానిస్టేబుల్‌కు మెరుగైన చికిత్స..

నగరంపాలెం: తెనాలి వైకుంఠపురం దేవ స్థానం ప్రాంగణంలో దుండగులను పట్టు కునే ప్రయత్నంలో అత్యంత ధైర్యసాహసా లను ప్రదర్శించి, ఈక్రమంలో గాయాలై గుంటూరులోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెనాలి ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ వై.రమేష్‌బాబును పోలీసు అధికారులు పరామర్శించారు. వైద్యసేవల నిమిత్తం రూ.50 వేలు అందజే శారు. కానిస్టేబుల్ ధైర్య సాహసాలను డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి అభినందిం చారు. డీజీపీ ఆదేశాలతో గుంటూరు రేంజ్ డీఐజీ పాలరాజు తక్షణమే కానిస్టేబుల్‌కు అత్యవసర చికిత్స ఖర్చుల నిమిత్తం నగ దును పోలీస్ వెల్ఫేర్ నిధి నుంచి మంజూరు చేశారు. గుంటూరు ఏఎస్పీ (ఎల్/ఓ) కె.శ్రీ నివాసరావు, తెనాలి డీఎస్పీ బి.జనార్ధన రావు, సీఐ కె.చంద్రశేఖర్ ఆసుపత్రికి చేరుకు ని, కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రమేష్‌బాబు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం పోలీస్ శాఖ మంజూరు చేసిన రూ.50 వేలను రమేష్‌బాబు తండ్రి బసవయ్యకు అందించారు.

క్లుప్తంగా

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

బల్లికురవ: గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాలు.. బల్లికురవ సమీపంలోని ఈర్లకొండకు తూర్పు భాగంలో నక్కబొక్కలపాడు గ్రామ ఈర్ల చెరువు ఉంది. ఈ చెరువు కట్టపై చెట్టుకు 40 నుంచి 50 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శవం గుర్తించే పరిస్థితి లేదు. శనివారం అక్కడకు కట్టెలు కొట్టుకునేందుకు వెళ్లిన వాళ్లు దుర్వాసన రావటంతో స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా ప్రదేశాన్ని సంతమాగులూరు సీఐ ప్రభాకర్, ఎస్ఐ వీ వేమన పరిశీలించారు. బాడీకి సంబంధించిన ఆనవాళ్లు లేకపోవటం, కుళ్లిన దుర్వాసన వస్తుండటంతో ప్రత్యేక అంబులెన్స్‌లో పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సింది.

మహిళ అనుమానాస్పద మృతి



కొండ చిన్ని (ఫైల్)

కొల్లూరు: మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల అందించిన వివరాలు.. కొల్లూరు శ్రీనివాస థియేటర్ సమీపంలో సూర్యదేవర ప్రభావతికి చెందిన గృహంలోని చిన్నపాటి రేకుల గదిలో ఒంటరి మహిళ కొండ చిన్ని(50) అద్దెకు నివసిస్తుంది. హోటళ్లలో పనిచేయడంతో పాటు, మృతురాలు వడ్డీలకు ఇస్తూ జీవనం సాగిస్తోంది. ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురవడంతో అద్దెకు ఉంటున్న గదికే పరిమితమైంది. వారం రోజుల క్రితం హోటళ్లలో పనిచేసే తోటి కూలీలు పరామర్శించి టిఫిన్ అందజేసి వచ్చారు. అయితే శుక్రవారం సాయంత్రం కేబుల్ టీవీ బిల్ కోసం వెళ్లిన యువకుడు ఇంటిలో కుళ్లిపోయి ఉన్న స్థితిలో ఉన్న చిన్ని మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ జి.రాజ్యలక్ష్మి పరిశీలించారు. వీఆర్‌ఓ రవికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. విజయవాడలో ఆమె సోదరికి సమాచారం అందించారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి ఉండటంతో ఘటనా స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహం ఉన్న పరిస్థితిని బట్టీ మహిళ మరణించి 5 నుంచి 7 రోజుల అయి ఉండవచ్చునని పోస్టుమార్టం నిర్వహించిన వైద్యుడు పోలీసులకు చెప్పినట్లు సమాచారం. ఘటనా ప్రాంతాన్ని వేమూరు రూరల్ సీఐ వెంకటేశ్వరరావు పరిశీలించి కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- డీఎస్పీ ప్రసాదరావు
- జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం
- జిల్లా నలుమూలల నుంచి 20 జట్ల రాక



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఎస్పీ ప్రసాదరావు

చీరాల రూరల్: చెడు అలవాట్లను విడనాడి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీఎస్పీ ప్రసాదరావు ఆకాంక్షించారు. ప్రసాద్‌నగర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను శనివారం రాత్రి ప్రారంభించారు. డీఎస్పీ మాట్లాడుతూ క్రీడలలో నైపుణ్యం కనబరచిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. అంతేకాక నిత్యం క్రీడలపై మక్కువ పెంచుకున్నట్లయితే శరీరధారుడ్యం పెరగడమే కాకుండా స్నేహ పూరిత వాతావరణంలో ఉంటారని పేర్కొన్నారు. అనంతరం వివిధ జట్ల క్రీడాకారులు పోటీల్లో పాల్గొని ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. మూడు రోజులు పాటు నిర్వహించే పోటీలు ప్రతిరోజు ఫ్లడ్ లైట్ల వెలుగులో పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో తలపడేందుకు జిల్లా నలుమూలల నుంచి 20 జట్లు పాల్గొన్నాయి. పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాజట్లకు మొదటి బహుమతిగా కారుణ్యసేవా సమితి కొత్తపేట రూ.20 వేలు, రెండో బహుమతిగా ప్రసాదనగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ రూ.15 వేలు, మూడో బహుమతిగా గాదె సురేంద్ర కొత్తపేట రూ.10 వేలు, నాలుగో బహుమతిగా శ్రీకాంత్‌రెడ్డి(చీరాల) రూ.5 వేలు, బెస్ట్‌రైడర్, బెస్ట్ డిఫెండర్లకు వడ్లమూడి వెంకటేశ్వరరావు(కొత్తపేట) రూ.5 వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలకు అంపైర్లుగా ఎన్.రవీంద్రబాబు, బాలగురవయ్య, అచ్చయ్య, శ్రీను, శివ సినీంద్రి వ్యవహరించారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు షేక్ హుమయూన్ కబీర్ పాల్గొన్నారు.

డాక్టర్ యాస్మిన్ దంపతులకు సన్మానం



సన్మానిస్తున్న డాక్టర్ శ్రావణ్‌బాబు

గుంటూరు మెడికల్: గుంటూరు డీఎంహెచ్‌వోగా, వైద్య ఆరోగ్య శాఖ రీజినల్ డైరెక్టర్‌గా విశేష సేవలందించి ఇటీవల పదవీ విరమణ చేసిన డాక్టర్ జొన్నలగడ్డ యాస్మిన్, డాక్టర్ వెంకటేశ్వరరావు దంపతుల్ని శనివారం గుంటూరు డీఎంహెచ్‌వో కార్యాలయంలో పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది, వైద్య అధికారులు ఘనంగా సన్మానించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా కోవిడ్ సమయంలో డాక్టర్ యాస్మిన్ చేసిన సేవలను పలువురు వైద్యులు, వైద్య అధికారులు కొనియాడారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా సుమారు ఐదేళ్లపాటు అత్యధిక కాలం పని చేసి వైద్య ఆరోగ్య శాఖను అభివృద్ధి పథంలో నడిపించారని వెల్లడించారు. రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది రాష్ట్ర కార్యాలయంలో కూడా లెప్రసీ, ఎయిడ్స్ కార్యక్రమాల అమలులో తమదైన ముద్ర వేశారన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు, డీపీఎంఓ డాక్టర్ చుక్కా రత్నమన్మోహన్, డీఎల్వో డాక్టర్ బండారు సుబ్బారావు, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ నాగళ్ల జయరామకృష్ణ, పలువురు వైద్యులు, వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, శంకర కంటి ఆసుపత్రి ప్రతినిధులు పాల్గొన్నారు.

పథకం ప్రకారమే చంద్రబాబు దాడులు

దాచేపల్లి: చంద్రబాబు పథకం ప్రకారమే టీడీపీ కార్యకర్తలను రెచ్చగొడుతూ భౌతిక దాడులకు చేయిస్తున్నాడని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. ముత్యాలంపాడులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలందరికి దగ్గరయ్యారని, ఇవన్ని గమనించిన చంద్రబాబు, జనసేన నాయకులు ఎక్కడికక్కడే గొడవలు పెట్టుకోండి.. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయండని కార్యకర్తలను రెచ్చగొట్టుతున్నారని విమర్శించారు. చంద్రబాబు తన తప్పును కప్పిపుచ్చుకుని ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో గొడవలు సృష్టిస్తున్నారని విమర్శించారు. వినుకొండలో ఎమ్మెల్యే కారు వస్తే దారి ఇస్తే ఎటువంటి సమస్య ఉండేదికాదని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు కావాలనే ఎమ్మెల్యేని అడ్డుకుని దూషించి గొడవలు సృష్టించారని అన్నారు.

చిల్లర రాజకీయాలు ఎండగడతాం..

క్వారీ గుంతల్లో ప్రమాదవశాత్తూ పడి చిన్నారులు చనిపోతే టీడీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని, వారి చిల్లర రాజకీయాలను ఎండగడతామని కాసు అన్నారు. లోకేష్ పాదయాత్రకు వచ్చి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిపై అసత్యాలు ప్రచారం చేస్తే రూ.50వేలు డబ్బులు ఇస్తామని టీడీపీ నాయకులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు.

ఐదు లక్షల విలువైన శిరోజాలు చోరీ

నాదెండ్ల: ఇంటింటికి తిరిగి చిక్కు వెంట్రుకలు సేకరించే వ్యక్తి వద్ద నుంచి సుమారు రూ.5 లక్షల విలువైన శిరోజాలు చోరీకి గురైన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. గణపవరం గ్రామంలోని జాతీయ రహదారి పక్కన అయ్యప్ప ట్రావెల్స్ పక్కనే నివాసం ఉండే ప్రసాదం శ్రీనివాసరావు మహిళల శిరోజాలు సేకరించి లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ పేరిట ఎగుమతి చేస్తుంటాడు. గత నెల రోజులుగా గ్రామాలు తిరుగుతూ సేకరించిన శిరోజాలను తన నివాసంలో గ్రేడింగ్ చేసి ఎగుమతికి సిద్ధం చేశాడు. శుక్రవారం రాత్రి 11.30 గంటల సమయంలో శిరోజాలతో కూడిన 22 బ్యాగులు వాహనంలో లోడు చేయించాడు. 12.30 గంటల సమయంలో తన కుమారుడు వెంకటేష్, డ్రైవర్ పిచ్చయ్యతో వాహనంలో హైదరాబాద్ బయలుదేరారు. నరసరావుపేట వద్దకు వెళ్లగా గాలికి కొట్టుకోవటంతో అనుమానం వచ్చి వాహనాన్ని నిలిపి చూశారు. తాళ్లను మరలా బిగించి హైదరాబాద్‌కు తీసుకెళ్లాడు. అక్కడ దిగుమతి చేస్తున్న సమయంలో 21 బ్యాగులు మాత్రమే లెక్కకొచ్చాయి. ఒక బ్యాగు చోరీకి గురైనట్లు గుర్తించాడు. తిరుగు ప్రయాణమై ఇంటికి చేరాడు. ఇంటి వద్ద సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించగా, ఇరువురు వ్యక్తులు రాత్రి 11 గంటల సమయంలో బ్యాగును తీసుకెళ్తున్నట్లు గుర్తించాడు. చోరీ సంఘటనపై నాదెండ్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

తెనాలిలో కుండపోత

తెనాలిఅర్బన్: పట్టణంలో శనివారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ, ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అక్కడి నుంచి ఒక్కసారిగా చల్లబడి సాయంత్రం 5 గంటల సమయంలో భారీ వర్షం కురిసింది. దీంతో ప్రజలు కొంత సేదతీరారు. వర్షం వల్ల పట్టణంలోని పలు రోడ్లు జలమయమయ్యాయి.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

హెచ్‌ఎంలకు ముగిసిన శిక్షణ తరగతులు



హెచ్‌ఎంకు ప్రశంసా పత్రం అందజేస్తున్న రాష్ట్ర పరిశీలకురాలు కల్పన

బాపట్ల అర్బన్: ఉపాధ్యాయులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం రాష్ట్ర పరిశీలకురాలు కల్పన తెలిపారు. పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా (సీమ్యాట్) ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయి ప్రధానోపాధ్యాయులకు నాయకత్వ లక్షణాలపై మూడో విడత శిక్షణ శనివారం ముగిసింది. బాపట్లలోని విస్తరణ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో పనిచేస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. మంచి సమాజాన్ని నిర్మించడానికి విద్యార్థుల దశ నుంచే చిన్నారుల్లో మార్పు తేవాలని అన్నారు. విద్యారంగంలో సమూల మార్పులని అవగాహన చేసుకొని ముందుకు సాగాలని చెప్పారు. విద్యార్థుల విద్య భవిష్యత్‌ను పెట్టుబడిగా భావించి నాణ్యమైన, ఉత్తమ విద్యనందించాలని తెలిపారు. పాఠశాలల్లో చదివిన విద్యార్థులను ప్రపంచ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో ఉపాధ్యాయులు పని చేయాలని కోరారు. అనంతరం ప్రతిభ చూపిన ప్రధానోపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అకడమిక్ మానిటరింగ్ అధికారి మోజెస్ పాల్గొన్నారు.

బాలల చట్టాలపై అవగాహన



మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి చంద్రమౌళేశ్వరి, వేదికపై పీడీజే పార్థసారథి

గుంటూరు లీగల్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు క్యాలెండర్ యాక్టివిటీస్‌లో భాగంగా శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో పోలీసు అధికారులు, బాలల సంక్షేమ అధికారులు, ప్రత్యేక న్యాయమూర్తుల సభ్యులు, ప్రత్యేక జువెనైల్ పోలీసు విభాగాలకు బాలల చట్టాలపై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి ఆధ్వర్యంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి జి.చంద్రమౌళేశ్వరి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. సదస్సులో నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి నవ్యశ్రీ జువెనైల్ జస్టిస్ చట్టం, ఐపీసీ, బాలల సాక్ష్యానికి సంబంధించిన సాక్ష్యాధారాలు, సుప్రీంకోర్టు తీర్పులు, కేసులను త్వరితగతిన పరిష్కరించే ప్రక్రియను వివరించారు. ఏపీ చైల్డ్ అడ్వొకేసి ఫౌండేషన్ ప్రోగ్రాం డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబి పిల్లల రక్షణ, సంరక్షణ, చట్టానికి విరుద్ధంగా ఉన్న పిల్లలకు భిన్నమైన విధానాలపై మాట్లాడారు. ఏపీపీ సుకుమార్ కేసుల దర్యాప్తునకు అనుసరించాల్సిన విధానాలు, దర్యాప్తులో లోపభూయిష్టత అంశాలపై వివరించారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రొటెక్షన్ ఆఫీసర్ వాసంతి, జువెనైల్ సంక్షేమ శాఖ జిల్లా ప్రొబేషన్ అధికారి బి. సత్యనారాయణ ప్రసంగించారు.

బాబుకి స్వార్థ రాజకీయాలు కొత్త కాదు

- పోలీసులపై దాడి సిగ్గుచేటు
- వారు సంయమనం పాటించకుంటే పరిణామాలు వేరుగా ఉండేవి
- పోలీసు రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, రిటైర్డ్ ఎస్పీ చక్రపాణి



పట్నంబజారు: చిత్తూరు జిల్లా పుంగనూరులో టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు దాడులు చేయించటం సిగ్గుచేటని పోలీసు రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, విశ్రాంత ఎస్పీ చెన్నంశెట్టి చక్రపాణి మండిపడ్డారు. బ్రాడీపేటలోని ఆయన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముందస్తు పథకం ప్రకారమే.. కార్యకర్తలను కయ్యానికి ఉసిగొల్పారని, దాడిలో ఎంతో మంది పోలీసులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు తీవ్రంగా గాయపడటం బాధాకరమన్నారు. ఇటువంటి దాడులు చేయించి, తిరిగి ఇతరులపై ఆ నెపాన్ని నెట్టడం చంద్రబాబు కొత్తేమికాదన్నారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలోనే ఇటవంటి దాడులు చేయించటం, తద్వారా అలిపిరి వంటి ఘటనలను అడ్డుపెట్టుకుని సానుభూతి పొందాలనుకోవటం చంద్రబాబు నీచ రాజకీయాలని దుయ్యబట్టారు. పోలీసు వ్యవస్థ లేకుండా ఒక్క అడుగు ముందుకు వేయలేని చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ బాబు ఇటువంటి కుట్రలు చేసి పోలీసులపైనే దాడులు చేయించటం అమానుషమన్నారు. గతంలో సైతం చంద్రబాబు 'తింటానికి వచ్చారా..?' అని నీచమైన వ్యాఖ్యలు చేసిన పోలీసులపై వారికి ఉన్న గౌరవాన్ని స్పష్టంగా చూపెడుతున్నాయన్నారు. రోడ్ మ్యాప్ నిబంధనలను అతిక్రమించి, పుంగనూరులో జరిగిన మీటింగ్ టీడీపీ గూండాలను రెచ్చగొట్టిన చంద్రబాబు, పోలీసులపై దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకం



రోడ్డు ప్రమాదాలపై వాహన చోదకులకు ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసులు

బాపట్లటౌన్: రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా శనివారం జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు నో యాక్సిడెంట్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనదారులకు రోడ్డు భద్రత నియమాల గురించి, హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల కలిగే ఉపయోగాలను పోలీస్ సిబ్బంది వివరించారు. ముఖ్యమైన కూడళ్లు, బ్లాక్ స్పాట్స్, ప్రమాదభరిత ప్రాంతాల్లో జాతీయ రహదారులపై రేడియం స్టిక్కర్లు అతికించి ఇసుకతో నింపిన డ్రమ్స్‌ను జిల్లా పోలీస్ అధికారులు ఏర్పాటుచేశారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి అవకాశం వున్న ప్రదేశాల్లో తగిన ముందస్తు చర్యలు చేపట్టారు. వాహనదారులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

కృష్ణాజిల్లాలో వృద్ధురాలికి పెన్షన్ అందజేత

రేపల్లె: పట్టణంలోని 4వ వార్డుకు చెందిన దామెర్ల సాయిలీలా అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతూ కృష్ణాజిల్లా అవనిగడ్డలోని వైద్యశాలలో నాలుగు నెలలుగా చికిత్స పొందుతోంది. ఈ క్రమంలో వలంటీరు డొక్కు రాఘవేంద్ర అప్పటి నుంచి వృద్ధురాలి వద్దకు వెళ్లి పింఛను అందజేస్తున్నారు. శనివారం ఆమెకు వృద్ధాప్య పింఛను రూ.2750 నగదు అందజేశారు. దీంతో వృద్ధురాలి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, వలంటీరుకు కృతజ్ఞతలు తెలిపారు.

రేపు భట్టిప్రోలులో నిరసన దీక్ష

భట్టిప్రోలు: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భట్టిప్రోలు రథం సెంటర్‌లో సోమవారం నిర్వహించనున్న నిరసన దీక్షను విజయవంతం చేయాలని నాయకులు జి.బాలాజీ, ఎం.సత్యన్నారాయణల శనివారం తెలిపారు. చేనేత పరిశ్రమపై ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ జాతీయ చేనేత దినోత్సం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేతన్న నేస్తాన్ని చేనేత ఉప వృత్తుల వారికి వర్తింపజేయాలని కోరారు. హ్యాండ్‌లూమ్ బోర్డును పునరుద్ధరించాలని, సొసైటీలలో వస్త్ర నిల్వలను ఆప్కో ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తొలుత గ్రామంలో పొడుగుల సాగు వద్దకు వెళ్లి వారు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బి.నాగమల్లేశ్వరావు, ఎస్.గోపాల స్వామి, ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గుంటూరు హాస్పిటల్‌లో పింఛను అందజేత



శివకుమారికి పెన్షన్ నగదు ఇస్తున్న వలంటీర్

బాపట్ల: బాపట్ల పట్టణంలోని ఇమ్మడిశెట్టివారిపాలేనికి చెందిన ఇమ్మడిశెట్టి శివకుమారి అనారోగ్యంతో గుంటూరు హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. పెన్షన్ సొమ్మును వలంటీర్ కాగిత జీవన్‌బాబు స్వయంగా గుంటూరు హాస్పిటల్‌కు వెళ్లి అందించారు. ఈ మేరకు జీవన్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.



వేదం పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు



భట్టిప్రోలు: స్థానిక టీఎంరావు హైస్కూల్‌లో నిర్వహించిన వేదం పోటీల విజేతలు బాలవికాస్ చిన్నారులను శనివారం హెచ్ఎం చందలూరి రామకోటేశ్వరావు అభినందించారు. ఈ నెల 2న హై స్కూల్‌లో బాలవికాస్ కేంద్రాన్ని నిర్వాహకులు వేములపల్లి వెంకటేశ్వరావు ఏర్పాటు చేశారు. జూలై 23న జరిగిన వేదం పోటీల్లో 8 మంది బీ గ్రేడ్, ఐదుగురు సీ గ్రేడ్ సాధించారని ఆయన చెప్పారు. విజేతలు 13 మంది విద్యార్థులకు జూట్ బ్యాగులు, బాక్సులు అందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు వెళ్లి.. పింఛను నగదు ఇచ్చి..



కర్లపాలెం: కర్లపాలెం పంచాయతీలోని వలంటీర్ పిట్టు సాయికృష్ణారెడ్డి తన పరిధిలో వృద్ధాప్య పింఛను తీసుకుంటున్న ఓ వృద్ధురాలికి హైదరాబాద్ వెళ్లి పింఛను నగదు అందజేశారు. కర్లపాలేనికి చెందిన మంతెన సుబ్బమ్మ వృద్ధాప్యం పింఛను తీసుకుంటున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురవటంతో హైదరాబాద్‌లో ఉన్న తమ కుమార్తె ఇంటికి వెళ్లి విశ్రాంతి తీసుకుంటున్నారు. వలంటీరు పిట్టు సాయికృష్ణారెడ్డి తన సొంత ఖర్చులతో హైదరాబాద్ వెళ్లి శనివారం సుబ్బమ్మకు పింఛను నగదు అందజేశారు.

ఐఐటీలో 'మౌంట్ ఫోర్ట్' విద్యార్థులు

రేపల్లె: ఐఐటీ ప్రవేశాలలో మౌంట్ ఫోర్ట్ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు సీట్లు సాధించారు. ఎన్‌సీసీ కోటాలో పాఠశాల విద్యార్థులు కంచర్ల స్మిత్ ఒంగోలు ఐఐటీ కళాశాలలో, ఎం.డ్ర పాటి సిరివెన్నెల శ్రీకాకుళం ఐఐటీ కళాశాలలో అడ్మిషన్ సాధించారు. శనివారం ప్రిన్సిపాల్ బ్రదర్ కిరణ్‌కుమార్ వారిని పాఠశాలలో అభినందించారు.

మాతృభాషను పరిరక్షించుకుందాం



ఖాజీపాలెం(కర్లపాలెం): తేనెలూరు మన తెలుగు భాషను పరిరక్షించుకోవాలని ఖాజీపాలెం కేవీఆర్, ఎంకేఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శివప్రసాద్ తెలిపారు. కళాశాలలో శనివారం తెలుగుభాషపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలుగు మన మాతృభాష అయినందుకు గర్వించాలని చెప్పారు. బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రొఫెసర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ ఎందరో కవులు తెలుగుభాష మాధుర్యాన్ని పద్యాల ద్వారా కథల ద్వారా చాటి చెప్పారన్నారు. కళాశాల తెలుగు విభాగం అధిపతి పి.వీరాంజనేయులు, అధ్యాపకులు ఏడుకొండలు, కిషోర్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం

పెరవలిపాలెం(వేమూరు): బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు ఇవ్వాలని అమర్తలూరు ఐసీడీఎస్ అధికారి విజయలక్ష్మి అన్నారు. మండలంలోని పెరవలిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ జేవీ రమణమ్మ, క్రిష్ణ ప్రియ, ఆనంద్ సాగర్, శాంత కుమారి, రామ తులసి, లత పాల్గొన్నారు.



కౌలు రైతు కార్డు తీసుకోవాలి

కొల్లిపర: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కౌలు రైతులు రైతు భరోసా అర్హతకు తప్పని సరిగా కౌలు రైతు కార్డు(సీసీఆర్‌సి) తీసుకోవాలని ఏఓ కె.వెంకటరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 7వ తేదీ లోపల సీసీఆర్‌సీ కార్డులు తీసుకోవాలన్నారు. ఆర్బీకేల్లో బీపీటీ 5204 వరి విత్తనాలు సబ్సీపై ఇస్తున్నట్లు తెలిపారు.









ఎంపీ మోపిదేవికి జన్మదిన శుభాకాంక్షలు

రేపల్లె: రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి, ఇలాంటి జన్మదినోత్సవాలు జరుపుకోవాలని ఈ మేరకు వారు పంపిన లేఖలో ఆకాంక్షించారు.

పెదపులివర్రులో తల్లిపాల వారోత్సవాలు


ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ లలిత కుమారి

భట్టిప్రోలు: మండలంలోని పెదపులివర్రులో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఎంపీపీ లలిత కుమారి తల్లిపాల విశిష్టత, గర్భిణులు తీసుకోవాల్సిన పౌష్టికాహారాన్ని వివరించారు. సూపర్‌వైజర్ మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి జోజి, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత

కర్లపాలెం: వైఎస్సార్ బీమా పథకం ఆపదలో ఉన్న వారికి భరోసా కల్పిస్తుందని బుద్ధాం ఎంపీటీసీ సభ్యురాలు గొర్ల కమల తెలిపారు. గ్రామానికి చెందిన కర్నేటి శ్రీనివాసరావు శుక్రవారం గుండెపోటుతో మృతిచెందారు. మట్టి ఖర్చుల నిమిత్తం అతని భార్యకు వైఎస్సార్ బీమా పథకంలో శనివారం ఎంపీటీసీ గొర్ల కమల, కార్యదర్శి డి.పద్మావతి రూ.10వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ మిగతా నగదు రూ.90వేలు త్వరలో కుటుంబ సభ్యులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి


వివిధ అంశాలను వివరిస్తున్న ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మనోరంజని

అత్తోట(కొల్లిపర): ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు చిన్న వయస్సు నుంచే సాంకేతికతను అందిపుచ్చుకోవాలని అప్పుడే వారి జీవితంలో అనుకున్న శిఖరాలకు చేరుకుంటారని ఎర్లీచైల్డ్ హుడ్‌కేర్‌అండ్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.మనోరంజని అన్నారు. శనివారం మండలంలోని అత్తోట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఈసిసిఈ డే గురించి, తల్లిపాలు ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా మనోరంజని మాట్లాడుతూ చిన్నారులు కథ, ఆట, పాటలు ద్వారా వారిలో సృజనాత్మకత అభివృద్ధి చెంది ,ఎటు వంటి పరిస్థితి అయిన ఎదురుకునే శక్తి వారిలో ఉంటుందని తెలిపారు. అనంతరం సిడిపిఓ ఎం.సునీత తల్లి పాల ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి పాలు పట్టించాలని, అలా పట్టించిన ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా గా పని చేస్తూ అనేక రోగాలు రాకుండా బిడ్డకు రక్షణగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిసి ప్రథమ్‌కో ఆర్డినేటర్ స్వాతి ,సెక్టార్ సూపర్‌వైజర్ వై.నాగమణి, అంగన్‌వాడీ కార్యకర్తలు హె.లక్ష్మీ కుమారి, సిహెచ్ ధనలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





దేవుడులాంటి మనిషి పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆదిశేషగిరిరావు, కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి

తెనాలిరూరల్: సూపర్‌స్టార్ కృష్ణ జీవితంపై సీనియర్ జర్నలిస్ట్ యు. వినాయకరావు రచించిన దేవుడులాంటి మనిషి పుస్తకాన్ని కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఆవిష్కరించారు. తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామంలో శనివారం జరిగిన సూపర్‌స్టార్ విగ్రహావిష్కరణ సభలో పుస్తకాన్ని దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, నిర్మాత కె. అచ్చిరెడ్డి, కృష్ణకుమార్తెలు పద్మావతి, మంజుల, ప్రియదర్శినిలతో కలిసి ఆదిశేషగిరిరావు ఆవిష్కరించారు. పుస్తకం రచించే సమయంలో కృష్ణ చదివి మార్పులు చేర్పులు చేశారని, పుస్తకం ప్రచురణ పూర్తయ్యేలోగా ఆయన కన్నుమూయడం బాధాకరమని రచయిత వినాయకరావు తెలిపారు. సూపర్‌స్టార్ కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. సుధాస్వామి బుర్రిపాలెం గ్రామంలో 300 చీరలు, కృష్ణ చిత్రపటాలను పంపిణీ చేశారు.

ర్యాగింగ్‌తో జీవితం అంధకారం

న్యాయమూర్తి రాజశేఖర్

తెనాలిరూరల్: ర్యాగింగ్‌కు పాల్పడితే జీవితం అంధకారం అవుతుందని, జూనియర్ విద్యార్థులను భౌతిక, మానసికంగా వేధిస్తే కఠిన శిక్షలు తప్పవని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి. రాజశేఖర్ అన్నారు. తెనాలి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. మాలతి ఆదేశాల మేరకు సోమవారం తెనాలి ఎస్‌వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ నేరాలను అరికట్టాలని సుప్రీం కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. తోటి విద్యార్థులతో సోదర భావంతో మెలగాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే చెడు స్నేహాల పట్ల ఆకర్షితులు కాకుండా విద్యపై దృష్టి సారించి నిర్దేశించుకున్న లక్ష్య సాధనకై నిరంతరం శ్రమించాలన్నారు. సమాజంపై సరైన అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. సామాజిక మాధ్యమాల వినియోగంపై అప్రమత్తతతో వ్యవహరించాలని, అవసరం మేరకు మాత్రమే వాటిని ఉపయోగించాలని సూచించారు. నేటి యువత ఆధునిక పోకడలు పోతూ, కన్నవారు, సమాజంపై తమకున్న బాధ్యతను విస్మరించి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. అదే విధంగా చట్టాలపై అవగాహన కూడా కలిగి సరైన మార్గంలో పయనించి వారి వారి లక్ష్యాలను చేరుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు ఎవరికి చెప్పుకోలేని స్థితిలో ఉన్నప్పుడు మండల న్యాయ సేవాధికార సంస్థ వెన్నుదన్నుగా ఉంటుందని. తమ సమస్యను అర్జీ రూపంలో అందిస్తే వీలైనంత త్వరితగతిన సత్వర పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. తలిదండ్రులకు, విద్య నేర్పిన గురువులతో పాటుగా దేశానికి కూడా పేరు ప్రఖ్యాతులను తెచ్చే విధంగా నడుచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆరిగ రామారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మండలపు వేణుగోపాలరావు, సీనియర్ న్యాయవాది ఎన్వీ మహేశ్వరరావు, మానసిక వైద్యురాలు మంజరి, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది మహబూబ్, యర్రంశెట్టి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న న్యాయమూర్తి రాజశేఖర్

రేపల్లె రైల్వేస్టేషన్‌కు మహర్దశ

- అమృత్ భారత్ పథకంలో ఎంపికైన రేపల్లె రైల్వే స్టేషన్
- రూ.25.6కోట్లతో ఆధునికీకరణ
- నేడు డీఆర్‌ఎం చేతుల మీదగా శంకుస్థాపన



రేపల్లె రైల్వేస్టేషన్ ముఖ ద్వారం

రేపల్లెరూరల్: అమృత్ భారత్ పథకంతో రేపల్లె రైల్వే స్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. రైల్వేశాఖ ప్రవేశపెట్టిన అమృత్‌భారత్ పథకంలో రేపల్లె రైల్వే స్టేషన్ ఎంపికైంది. ఈ పథకం ద్వారా రేపల్లె రైల్వే స్టేషన్‌లో నూతన స్టేషన్ నిర్మాణం, ఆధునీకీకరణకు రూ.25.6కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆదివారం ఉదయం 9 గంటలకు రైల్వే డివిజనల్ మేనేజర్ రామకృష్ణ చేతుల మీదగా పనులకు శంఖుస్థాపన జరగనుంది. 2024 మార్చి నాటికి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. దీంతో రైల్వేస్టేషన్‌లో అత్యాధునిక భవనాల నిర్మాణంతో పాటు ప్లాట్ ఫారంపై అన్ని రకాల మౌలిక సదుపాయాలు సమకూరనున్నాయి. ప్రయాణీకులు వేచి ఉండేందుకు వెయిటింగ్ హాల్స్, రైళ్ల రాకపోకల వివరాలను తెలియజేసే ఎలక్ట్రికల్ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా ప్లాట్‌ఫారమ్‌పై ప్రయాణికుల సౌకర్యార్థం ఆధునిక ఫలహారశాలలు, స్వచ్ఛమైన తాగునీరు, ప్లాట్ ఫారంపై ప్రయాణికులు కూర్చునేందుకు బల్లలు, మరుగుదొడ్లు, దివ్యాంగులకు సౌకర్యాలు సమకూరనున్నాయి. ప్రయాణికుల అవసరాల మేరకు లిఫ్ట్, ఎస్కలేటర్‌లు ఏర్పాటవుతాయి. దీంతో పాటు ప్రయాణికుల భద్రత దృష్ట్యా స్టేషన్ ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. రైలు రాకపోకల సమయంలో ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు స్టేషన్‌లోకి వచ్చేందుకు ఒక మార్గం, బయటకు వెళ్లేందుకు మరో మార్గంను ఏర్పాటు చేయనున్నారు.

1931లో రైల్వేస్టేషన్ ఏర్పాటు..

తీరప్రాంతమైన రేపల్లెలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా 1931లో రేపల్లెలో రైల్వేస్టేషన్ నాటి మద్రాసు ప్రభుత్వంలో ఏర్పాటయ్యింది. అప్పటి నుంచి ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతూ ఉంది. ప్రస్తుతం రేపల్లె స్టేషన్ నుంచి సికింద్రాబాద్, దొనకొండ, గుంటూరు, తెనాలికి నిత్యం పలు రైళ్ల రాకపోకలు సాగుతున్నాయి. ప్రతి రోజు వేల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుండగా రూ.లక్షల్లో ఆదాయం సమకూరుతున్నట్లు రైల్వే అధికారులు తెలుపుతున్నారు. గుంటూరు డివిజన్‌లోనే అత్యధిక ఆదాయం సాధించే స్టేషన్‌లలో రేపల్లె రైల్వే ఒకటిగా స్థానం సాధించింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్‌భారత్ పథకంలో రేపల్లె రైల్వేస్టేషన్ ఎంపికై అభివృద్ధి చెందుతుండటంతో తీరప్రాంత ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు అమృత్ భారత్ స్టేషన్‌కు శంకుస్థాపన

తెనాలిరూరల్: తెనాలి రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ స్కీం(ఏబీఎస్ఎస్) కింద ఎంపికైన సంగతి తెలిసిందే. దేశ వ్యాప్తంగా ఈ పథకం కింద 508 స్టేషన్లు ఎంపికవగా వాటిలో తెనాలి స్టేషన్ ఒకటి. ఈ స్టేషన్లలో ఏబీఎస్ఎస్ కింద చేపట్టే అభివృద్ధి పనులకు ప్రధాని మోది ఆదివారం ఉదయం 10.50కు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసినట్టు తెనాలి రైల్వేస్టేషన్ మేనేజర్ టీవీ రమణ శనివారం తెలిపారు. ఉదయం 9 గంటల్నుంచి స్టేషన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, ప్రధన మంత్రి కార్యక్రమాన్ని డిజిటల్ స్క్రీన్‌పై ప్రత్యక్ష ప్రసారం చేస్తామని తెలిపారు. తొలుత 3వ తేదీ వరకే సలహాలు స్వీకరించాలనుకున్నామని, పనులు ప్రారంభించే వరకు స్వీకరిస్తామని చెప్పారు. ఏబీఎస్ఎస్ శంకుస్థాపన కార్యక్రమానికి ప్రయాణికులు ,ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని కోరారు.

ఏపీ ఎన్జీఓస్ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

కొల్లిపర: ఈనెల 21, 22 తేదీల్లో విజయవాడలో ఏపీ ఎన్జీఓస్ 21వ రాష్ట్ర మహాసభలకు ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మహాసభను విజయవంతం చేయాలని ఏపీ ఎన్జీఓస్ దుగ్గిరాల యూనిట్ ప్రెసిడెంట్ బి.వి. సాయిబాబు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పద్మావతి చేతుల మీదుగా రాష్ట్ర మహాసభ ఈ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ మహాసభకు ముఖ్య అతిథిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్ని సావనిర్ ఆవిష్కరిస్తారు అని తెలిపారు. కావున ప్రతి ఎన్జీఓస్ నాయకులు , ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 21, 22 తేదీల్లో ప్రతి మండలంలో సభకు రావడానికి బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు జి.నాంచారయ్య, ఎంపీడీఓ చంద్రమోహన్, మండల వైద్యాధికారిణి డాక్టర్ లక్ష్మిసుధ ,డాక్టర్ ప్రియాంక, ఎంపీహెచ్ఓ నాగరాజు, హెచ్ ఎస్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



మాత్రలను పంపిణీ చేస్తున్న ఎంఈఓలు లక్ష్మీనారాయణ, జయంతిబాబు

తెనాలిఅర్బన్: విద్యార్థుల్లోని రక్తహీనతను నిర్మూలించేందుకు ఈనెల 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని మండల విద్యాధికారి మేకల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుర్రిపాలెం రోడ్డులోని మాంటిస్సోరి స్కూల్ శనివారం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సున విద్యార్థులందరికి టాబ్లెట్స్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులందరు వాటిని వేసుకునే విధంగా చూడాలన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ల మెడికల్ ఆఫీసర్‌లు డాక్టర్ బీబీజాన్, డాక్టర్ సీహెచ్.సుబ్బారావులు మాట్లాడుతూ రెండు రోజుల్లో స్కూల్ పాయింట్‌కు ట్యాబ్లెట్స్ పంపనున్నట్లు తెలిపారు. విద్యార్థులందరికి రక్త పరీక్షలు నిర్వహించి, రక్తహీనత ఉన్న విద్యార్థులకు ఐరన్ ట్యాబ్లెట్స్‌ను కూడ పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులకు ఆల్బెండజోల్ ట్యాబ్లెట్స్‌ను పంపిణీ చేశారు. సమావేశంలో ఎంఈఓ-2 జయంతిబాబు, ఎంఆర్‌సీలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మెకానిక్ మృతి

తెనాలిరూరల్: ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఘటనలో మెకానిక్ మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు పట్టణ నాజరుపేటకు చెందిన బైక్ మెకానిక్ (27) శుక్రవారం అర్ధరాత్రి దాటాక రైల్వేస్టేషన్ వద్దకు వచ్చాడు. తిరుగు ప్రయాణంలో బస్టాండ్ వంతెన వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని స్థానికులు 108లో తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ తెల్లవారుజామున మృతి చెందాడు. వైద్యశాల నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు త్రీ టౌన్ ఎస్ఐ కె. వెంకటేశ్వరరావు శనివారం రాత్రి తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలి

తెనాలిఅర్బన్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీస్ నాయకులతో తెనాలిలో శనివారం ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదిస్తామని బీజేపీ గతంలో ప్రకటించిందని గుర్తు చేశారు. కానీ నేడు ఆమాట మరచిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మాదిగలను చైతన్యం చేసేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. త్వరలో చలో హైదరాబాద్ కార్యక్రమంతో పాటు మాదిగల విశ్వరూపమహాసభను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సమావేశంలో నాయకులు మంద వెంకటేశ్వరరావు మాదిగ, వేమూరి సుధీర్ మాదిగ, కొండమూది బోసు బాబు మాదిగ, ఆలపాటి కరుణ మాదిగ, జయప్రకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి బస్సు యాత్ర

తెనాలిఅర్బన్: ప్రభుత్వాలు పేదలపట్ల వ్యవహరిస్తున్న నిరంకుశ విధానాలను నిరశిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి రాష్ట్రాన్ని రక్షించండి- దేశాన్ని కాపాడండి అనే నినాదంతో బస్సు యాత్ర నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ పేర్కొన్నారు. తెనాలిలోని సీపీఐ కార్యాలయంలో శనివారం తెనాలి నియోజకవర్గ పార్టీ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు యాత్ర విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ నుంచి ప్రారంభం అవుతుందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అది పర్యటిస్తుందని చెప్పారు. ఈనెల 26న రేపల్లె వచ్చి అక్కడి నుంచి తెనాలి, మంగళగిరి , తుళ్ళూరు చేరుతుందన్నారు. అక్కడ భహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆరోజున తెనాలిలో జరిగే భహిరంగ సభలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మద్దినేని కిరణ్ బాబు చెరుకుమల్లి సింగారావు, గురుబ్రహ్మం, బొల్లిముంత కృష్ణ, తుంగ బాలస్వామి నాయకులు పాల్గొన్నారు.